క్లుప్తంగా

కోదండరామస్వామి ఆలయానికి శిద్దా విరాళం

చీమకుర్తి: స్థానిక కోదండరామస్వామి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు మంగళవారం రూ.1 లక్ష రూపాయలను ఆలయ నిర్వాహకులు నారాయణం చిరంజీవికి విరాళంగా అందించారు. తొలుత శిద్దా రాఘవరావు దంపతులు హరిహరక్షేత్రంలో పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదాలను స్వీకరించారు.

రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం



దూడలకు గొంతువాపు టీకాలు వేస్తున్న సిబ్బంది

నాగులుప్పలపాడు: పాడి రైతుల సంక్షేమం కోసం, పశు పోషకుల అభివృద్ధి కోసం రిలయన్స్ ఫౌండేషన్ ట్రస్టు నిరంతరం కృషి చేస్తుందని రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళవారం మద్దిరాలపాడులో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో పశు వైద్యులు అనురాధ 5 పశువులకు కృత్రిమ గర్భధారణ పరీక్ష, 5 పశువులకు చూడి పరీక్ష, 25 పశువులకు గొంతువాపు టీకాలు అందించినట్లు తెలిపారు. వైద్య సహాయకురాలు దివ్యవాణి ఉన్నారు.

గంజాయితో జీవితం నాశనం



గంజాయిపై అవగాహన కల్పిస్తున్న మైన్స్ డీడీ, సీఐ, ఎక్సైజ్ సిబ్బంది

చీమకుర్తి: గంజాయి ఉత్పత్తుల వినియోగం వలన కలిగే అనర్థాలపై గ్రానైట్ కార్మికులకు మంగళవారం రామతీర్థంలో అవగాహన కల్పించారు. ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మైన్స్ డీడీ బి.జగన్నాథరావు, సీఐ వంశీధర్, ఎక్సైజ్ ఎస్సై నగేష్ పాల్గొన్నారు. గ్రానైట్ యజమానుల ద్వారా వారి క్వారీల్లో పనిచేసే ఒడిషా, యూపీ, బీహార్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు గంజాయి వినియోగం వలన కలిగే దుష్పరిమాణాలపై వివరించారు.

వైభవంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం



సాయిబాబా ఆలయంలో పుష్పయాగం

ఒంగోలు మెట్రో: స్థానిక లాయరుపేట షిర్డీ సాయిబా మందిరంలో 34వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సాయిబాబా మూలవిరాట్ కు సుగంధ పరిమళ ద్రవ్యాలతో ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించి పూలతో అలంకరించారు. అనంతరం పుష్పయాగం కనులపండువగా సాగింది. సాయంత్రం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా సాయిబాబాకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 7 గంటలకు సాయినాథుని రథోత్సవం వైభవంగా సాగింది. రామాల పెద్ద అంకయ్య చౌదరి, వెంకటరమణ ఉభయ దాతలుగా పాల్గొన్నారు.

విద్యుత్ అక్రమ కనెక్షన్లపై విజిలెన్స్ దాడులు

చీమకుర్తి: మర్రిచెట్లపాలెం పరిధిలో అక్రమంగా విద్యుత్‌ను వాడుతున్న వినియోగదారులపై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తోట శ్రీనివాసరావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్. అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో వారి సిబ్బంది 36 బృందాలుగా విడిపోయి 2894 విద్యుత్ సర్వీస్‌లను తనిఖీలు చేశారు. నేరుగా కరెంటు వాడుకుంటున్న 3 సర్వీస్‌లు, మీటర్‌ను బైపాస్ చేసి వాడుకుంటున్న 4 సర్వీస్‌లు, అదనపు లోడుతో వాడుకుంటున్న 3 సర్వీస్‌లను గుర్తించారు. రూ.1,10 లక్షలను అపరాధ రుసుంగా విధించినట్లు చీమకుర్తి, మర్రిచెట్లపాలెం ఏఈ వి.శ్రీనివాసరావు తెలిపారు. చీమకుర్తి, దర్శి, పొదిలి డీఈఈలు డి.వెంకట కృష్ణారెడ్డి, కె.పిచ్చియ్య, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఒంగోలు: ప్రయాణికుల సమస్యలపై బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రయాణికులు 9959225695 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మీరంతా నా సైన్యం..అదే నాకు ధైర్యం

- కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని



ఎమ్మెల్యే బాలినేనిని సన్మానిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు

ఒంగోలు సబర్బన్: 'మీరంతా నా సైన్యం.. అదే నాకు ధైర్యం' అని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. బాలినేని 60వ పుట్టిన రోజును పురస్కరించుకొని కార్పొరేటర్ల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో బాలినేని మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తానే పోటీ చేస్తానన్నారు. తన కుమారుడిని ఎన్నికల్లో పోటీ చేయాలని కోరినా, ప్రణీత్ అందుకు అంగీకరించలేదని, ఈ సారి ఎన్నికల్లో నన్నే పోటీచేయమని కోరాడన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నన్నెవరూ ఒక్క మాట కూడా అనలేదని, కానీ టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల మాత్రం లేనిపోని అభాండాలు వేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నన్నేమీ అనలేక నా కుమారుడిపై లేనిపోని అభాండాలు వేస్తున్నాడన్నారు. ఎక్కడో అమెరికాలో ఉండే వాడికి డబ్బులిచ్చి మరీ మాట్లాడిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఏం చేయకుండా కొడుకుని అంటుంటే ఏ తండ్రికైనా బాధ ఉండదా అని పేర్కొన్నారు. తాను ప్రజలకు తప్ప మరెవరికీ తలవంచనన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని, నాయకులను అప్రమత్తం చేసేందుకే కొంచెం గట్టిగా మాట్లాడాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికే సర్వేలు వచ్చాయని వచ్చే ఎన్నికల్లో తాను 30 నుంచి 35 వేల మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కూడా కలిసినప్పుడు ఎన్నికల్లో విజయం సాధించి నా పక్కనే కూర్చుంటావని చెప్పారని పేర్కొన్నారు. ఈ నెలలోనే 25 వేల మందికి పట్టాలిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మీరంతా కష్టపడి పనిచేసి తనను గెలిపించాలన్నారు. ఈ నెల 21వ తేదీన సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజును కూడా అందరం ఘనంగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్లు వెలనాటి మాధవ రావు, వేమూరి సూర్య నారాయణతో పాటు కార్పొరేటర్లంతా బాలినేనిని గజమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

వాసన్నను మరో మారు గెలిపించుకుందాం



ఒంగోలులో బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం



చీమకుర్తి: కేక్‌ను కట్ చేస్తున్న దుంపా చెంచిరెడ్డి



నాగులుప్పలపాడులో కేక్ చేస్తున్న ఎంపీపీ, పార్టీ నాయకులు

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి

ఒంగోలు: ప్రజల అభిమాన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డిని మరో మారు గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ బీసీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జంకె వెంకటరెడ్డి, ప్రణీత్‌రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, కటారి శంకర్‌లు కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ బాలినేని రాజకీయాల్లో మరింతగా ఎదగాలని, 2024 ఎన్నికల్లో గెలిపించుకోవడం ద్వారా మరోమారు మంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలితిరుపతిరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత నేత్ర శిబిరం నిర్వహించడం అభినందించదగ్గ అంశం అన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలిశెట్టి నాగేశ్వరరావు, గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, కృష్ణబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ తిర్లిక శ్రీనివాసులు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం విశ్వసేవిక వృద్ధాశ్రమంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ జిల్లెళ్లమూడి రమాదేవి ఆధ్వర్యంలో నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ బధిరుల ఉన్నత పాఠశాలలో ఒంగోలు నగర రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి , వారి మిత్రబృందం హరినారాయణరెడ్డి, వెన్నపూస శ్రీరాములరెడ్డి, సాయికృష్ణారెడ్డి, అనంతేశ్వరస్వామి, కల్లం కోటిరెడ్డిల నేతృత్వంలో వారి డివిజన్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.



మద్దిపాడు: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి,మండవ అప్పారావు

ఒంగోలు టౌన్/ఒంగోలు సెంట్రల్: స్థానిక మాతాశిశు వైద్యశాలలో ఆస్పత్రి డైరెక్టర్ సాదం విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, మేయర్ గంగాడ సుజాతతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆస్పత్రిలోని గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. తమ్మినేని మాధవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరావు, డాక్టర్ శశికాంత్, నాయకులు కటారి శంకర్, తూము పద్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ వసతి గృహంలో బత్తుల కాశీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. నగర మేయర్ గంగాగ సుజాత, కటారి శంకర్, జూజుల క్రిష్ణ, జయరాం రాఘవ రెడ్డి, చిన్నయ్య, మర్రి శ్రీనులు పాల్గొన్నారు.

చీమకుర్తి: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం సంతనూతలపాడులో స్థానిక మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఎంపీపీ బి.విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, జేసీఎస్ కన్వీనర్ దుంపా యలమందారెడ్డి, స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. నాగులుప్పలపాడులో ఎంపీపీ నమలపు అంజమ్మ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. జగనన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కండ్లగుంటలో ట్రస్టు చైర్మన్ వారా వీర్రాజు ఆధ్వర్యంలో పెన్షన్‌దారులందరికీ ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, వైస్ ఎంపీపీ కన్నా రాధ, సర్పంచ్‌లు పల్లెర్ల అంజిరెడ్డి, అశోక్, చిన్నం సుజాత సురేష్, ఎంపీటీసీలు మున్నంగి వెంకట్రావు, పొద పవన్, నాయకులు అన్నెం వెంకట్రామిరెడ్డి, మద్దిసాని నాగేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీను, కార్యకర్తలు ఉన్నారు.

మద్దిపాడు: మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి ఆధ్వర్యంలో బాలినేని శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు కేక్ కట్‌చేశారు. కేక్‌ను అందరికి పంపిణీ చేశారు. అనంతరం అంతా ఒంగోలు బాలినేని నివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు పిట్టల ఆంజనేయులు, తేళ్ల పుల్లారావు, మజీద్, సింగయ్య, గుడ్డపాతల రవి, బాలచంద్రమౌళి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, ఎంపీటీసీలు పల్లకి పద్మకుమారి, పైనం ప్రభాకర్, సర్పంచ్‌లు నారా సుబ్బారెడ్డి, బొమ్మల రామాంజనేయులు, మండల నాయకులు పూపాటి అప్పారావు, జయమ్మ, మస్తానమ్మ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలి



పెదకొత్తపల్లిలో పట్టిక ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, అప్పారావు



పోతవరంలో పాల్గొన్న నాయకులు

మద్దిపాడు: జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అన్నారు. పెదకొత్తపల్లిలో మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మండల కన్వీనర్ మండవ అప్పారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఒక్క పెదకొత్తపల్లి గ్రామానికే 21 కోట్ల రూపాయలపైగా డీబీటీ నాన్ డీబీటీ ద్వారా లబ్ధిదారులకు చేరాయన్నారు. మండల జేసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు కొత్తపల్లి సొసైటీ అధ్యక్షుడు గట్టినేని అయ్యన్న పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: పేదల సంక్షేమ వారధిగా పాలన సాగిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మంగళవారం పోతవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో ఇప్పటి వరకు అందిన సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, సర్పంచ్ శీలం రేణుక చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామంలోని ఇంటింటికీ జగన్‌మోహన్ రెడ్డి చేసిన మేలును వివరిస్తూ కార్యక్రమం నిర్వహించారు. జగనన్న ఫౌండేషన్ వారా వీర్రాజు, జేసీఎస్ కన్వీనర్ కుమ్మారి సుధాకర్, వైస్ ఎంపీపీ కన్నా రాధ, పొద పవన్ ఉన్నారు.

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలన మేలు జరిగితేనే ఓటేయాలని.. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ పుల్లగూర రమణమ్మ సంక్షేమ పథకం లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆర్.ఎల్.పురం లో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో రూ.28 కోట్ల విలువ కలిగిన సంక్షేమ పథకాల వివరాలున్న బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ వంకాయల పాటి అహరోను, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, పమిడి ఆంజనేయులు, నరశింహారావు, తిరుపాలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయాలి



కొత్తపట్నంలో కిట్లు అందజేస్తున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

మద్దిపాడు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు మంగళవారం అన్నాడు. స్థానిక నాయకులతో సమన్వయం చేసుకోవాలని సచివాలయ కార్యదర్శులకు తెలిపారు. ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు మాట్లాడుతు మండలంలోని అన్ని సచివాలయాలను 4 క్లస్టర్లుగా విభజించామని ఒక్కో క్లస్టర్‌కు ఇద్దరు పీడీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15 నుంచి 31 లోపు సచివాలయ స్థాయి, జనవరి 1 నుంచి 14 వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కొత్తపట్నం: ఆనందం, ఆరోగ్యం, సంతోషం కోసం ఆటలు ఎంతో స్ఫూర్తిని ఇస్తాయని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ప్రధానంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్ బీవీ రమణారావు, బీఎస్ఎం జెడ్పీ హెచ్ఎస్ స్కూల్ పీడీ సాయికిషోర్, కట్టా శేఖర్, పురిణి మహేష్, బాలాజీ నాథ్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించుకుందామని ఎంపీడీఓ పి.అజిత అన్నారు. పీఈటీలు, వలంటీర్లతో నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఒంగోలు ఎంఈవో-2 సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కళోత్సవ పోటీలు



ప్రశంస పత్రాలను అందుకుంటున్న దేవరపాలెం సోషల్ స్కూల్ అసిస్టెంట్ నాగలక్ష్మి



ఫ్యాన్సీ డ్రెస్ ప్రదర్శనలో ప్రశంసపత్రాలను అందుకుంటున్న విద్యార్థి

- రాష్ట్రస్థాయికి పలువురు ఎంపిక
- 10 విభాగాల్లో దేవరపాలెం హైస్కూలు విద్యార్థుల సత్తా

చీమకుర్తి: జిల్లా స్థాయి కళోత్సవ పోటీల్లో ప్రతిభ చాటిన 17 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు సంతనూతలపాడు మండలం మైనంపాడు డైట్ కాలేజీలో జిల్లా స్థాయి కళోత్సవ పోటీలను స్థానిక ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రభుత్వ హైస్కూళ్ళ నుంచి హాజరైన విద్యార్థులకు శాస్త్రీయ, సంప్రదాయ, జానపద విభాగాల్లో పాటలు, నృత్యం, వాయిద్యం, ఏకపాత్రాభినయం, చిత్రలేఖనం , బొమ్మల తయారీ వంటి 10 రకాల అంశాల్లో పోటీలను నిర్వహించారు. ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించిన వారిలో 17 మందిని ఎంపిక చేశారు. వారు ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను, మెమొంటోలను అందజేశారు. కళోత్సవ నిర్వాహకులు ఎం.రవీంద్రప్రసాద్, స్థానిక అధ్యాపకులు పాల్గొన్నారు.

దేవరపాలెం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ

చీమకుర్తి మండలం దేవరపాలెం జిల్లాపరిషత్ హైస్కూలుకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు స్కూలు అసిస్టెంట్ నాగలక్ష్మి తెలిపారు. మొత్తం 10 రకాల విభాగాల్లో ప్రదర్శించిన కళోత్సవ పోటీల్లో 9 అంశాల్లో ప్రథమ స్థానం, రెండు అంశాల్లో ద్వితీయ స్థానం సాధించి జిల్లాలోనే ఉత్తమ కళా నైపుణ్యాలను ప్రదర్శించినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం



గుండాయపాలెంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ అజిత

ఒంగోలు రూరల్: ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉంటేనే వారికి ప్రయోజనం చేకూరుతుందని ఎంపీడీఓ పి.అజిత అన్నారు. మండలంలోని గుండాయపాలెం సచివాలయంలో సర్పంచ్ రేవు సౌజన్యరామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కరవది పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాణి, వ్యవసాయాధికారి కిషోర్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్‌బాబు, ఏపీఎం గోపినాథ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎలిజబెత్‌రాణి తదితరులు ఆయా శాఖల పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉషారాణి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, యోగయ్యయాదవ్, బొద్దులూరి ఆంజనేయులు శగ్గం శ్రీనివాసరావు, సర్పంచ్ కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ



ఈతముక్కల (కొత్తపట్నం): 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వం రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేస్తుందని వ్యవసాయ సలహా మండలి బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి అన్నారు. ఈతముక్కల భరోసా కేంద్రంలో శనగ విత్తనాల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఇప్పటికే 14 రైతు భరోసా కేంద్రాల్లో 670 క్వింటాళ్ల శనగ విత్తనాలు అందజేశామన్నారు. తుమ్మ పుల్లయ్య, సంజీవరెడ్డి, వీహెచ్ఏ అనీల్, రైతులు పాల్గొన్నారు.

- బాలినేనికి శుభాకాంక్షల వెల్లువ



ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఒంగోలు నగర నాయకులు, ఎమ్మెల్యే కరణం బలరాం, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, ఒంగోలు మహిళా నాయకురాళ్లు, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ కటారి రామచంద్రరావు, ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు శరత్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు మాదిగ, ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ యాదాల అశోక్, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాని రాజశేఖర్ తదితరులు

ప్రసన్నాంజనేయునికి మన్యసూక్త హోమం

ఒంగోలు మెట్రో: కార్తీక మాసం అమావాస్య మాసాభిషేకాల ముగింపు సందర్భంగా కొప్పోలులోని కార్యసిద్ధి ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్‌కు ఆలయ ప్రధాన అర్చకుడు పరాంకుశం సమీర్ కుమార్ ఆధ్వర్యంలో పురుషసూక్తంతో రుద్రాభిషేకం చేశారు. వడమాల, 108 కదిలీ ఫలాల అలంకరణతో సహస్రనామార్చన చేశారు. భక్తుల చేత సామూహికంగా మన్యసూక్త సహిత మహా హనుమత్ యజ్ఞం నిర్వహించారు. స్వామికి ఎదురుగా 30 కేజీల అన్నం కుంభంగా చేసి అన్న కూట మహోత్సవం మహా శాంతి వైభవంగా జరిపించారు. కార్యక్రమంలో కొప్పోలు గ్రామ వాస్తవ్యులు కాట్రగడ్డ దేవేంద్రరావు, సునీత స్వామి ఉత్సవ విగ్రహానికి సుమారుగా 400 గ్రాముల రజిత కిరీటం, స్వామి చెవులకు శంఖ చక్రాలు సమర్పించారు.



అన్నకూట మహోత్సవంలో ప్రసన్నాంజనేయ స్వామి